విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

7న సీపీఐ జిల్లా కార్యవర్గ, సమితి సమావేశం

విశాలాంధ్ర-గన్నవరం : ఈ నెల 7వ తేదీన కమ్యూనిస్టు పార్టీ కృష్ణా జిల్లా కార్యవర్గ సమావేశం జరుగుతుందని సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు ఆదివారం ఒ ప్రకటనలో తెలిపారు. గన్నవరంలోని కామ్రేడ్ చింతపల్లి పాపారావు భవనం సీపీఐ నియోజకవర్గ సమితి కార్యాలయంలో 7 తేదీన బుధవారం ఉదయం 9 గంటలకు కార్యవర్గ సమావేశం జరుగుతుందని, మధ్యాహ్నం 1 గంటకు కమ్యూనిస్టు జిల్లా సమితి విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్, సీపీఐ జిల్లా నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు సమితి సభ్యులు సకాలంలో హాజరుకావాలని పెద్దు వాసుదేవరావు కోరుతున్నారు.

రైతులకు బకాయిలు విడుదల : కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : 2022-23, 2023-24 సంవత్సరాలకు సంబంధించిన రాష్ట్రీయ కృషి వికాస యోజన పథకం (ఆర్‌కెవివై) కింద రైతులకు రావాల్సిన రాయితీ బకాయిలు రూ.20 లక్షలు విడుదల చేసినట్లు కలెక్టర్ డీకె. బాలాజీ తెలిపారు. కలెక్టరేట్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో కృష్ణాజిల్లా లో ఉద్యాన పంటలు పండిస్తున్న రైతులకు రావాల్సిన రాయితీ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబందించిన ఆయిల్‌పామ్ పంటకు సంబంధించిన రాయితీ నిదులు 40 శాతం మేరకు రూ.113 లక్షలు, ఉద్యాన శాఖ ద్వారా రైతులకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక చేయూతగా వివిధ పంటలకు సంబంధించిన రాయితీలు ప్రకటిస్తూ విధివిధానాలు, మార్గదర్శకాలు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించింది. రాష్ట్రీయ కృషి వికాస యోజన పథకం, కొబ్బరి అభివృద్ధి బోర్డు పథకం, ఎంఐడిహెచ్ పథకం, ఆయిల్ పామ్ పథకం ఇవి రైతులకు అందించే నాలుగు పథకాలు వాటరి అందించే రాయితీ వివరాలను రైతులు ఉద్యాన అధికారి ద్వారా వివరాలు తెలుసుకుని దరఖాస్తులు చేసుకుని రాయితీలు పొంద వచ్చని అన్నారు. మైక్రో ఇరిగేషన్ పథకానికి కృష్ణాజిల్లాకు 1800 హెక్టార్లు భౌతిక లక్ష్యం నిర్దేశిస్తూ 12.96 కోట్ల రూపియలు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. వచ్చే వారం నుండి రైతు సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు కలెక్టర్ బాలాజీ తెలిపారు.

వివాదాస్పదమైన ఫ్లెక్సీ తొలగింపు

విశాలాంధ్ర-పెడన : టిడిపి, వైసిపి వర్గాల మధ్య ఏర్పడిన ఫ్లెక్సీల వివాదంతో పెడన బస్టాండ్ సెంటర్లో ఆదివారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు జోక్యం చేసుకొని ఇరు వర్గాలకు నచ్చచెప్పడంతో ఉద్రిక్తత సదలింది. పెడన బస్ స్టేషన్ ఆర్టిసి ఆవరణలో టిడిపికి చెందిన ఫ్లెక్సీ ఉండేది. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల సందర్భంగా ఫ్లెక్సీ చిరిగిపోయింది. ఆ ఫ్లెక్సీ నినాలుగు రోజుల క్రితం తొలగించినవైసిపి వర్గీయులుదాని స్థానంలోవైసిపి ఫ్లెక్సీన్ ఏర్పాటు చేశారు.రాత్రి సమయంలో సందర్భం లేకపోయినా వైసిపి ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. దీంతో టీడీపీ వైసీపీ వర్గీయుల మధ్యవివాదం నెలకొంది.కాగా ఆదివారం టిడిపి నాయకులు వాహెబ్ ఖాన్ ,బెజవాడ నాగరాజు, హమీదుల్లా తదితరులు వైసిపి ఫ్లెక్సీ నితొలగించిదాని స్థానంలో ఏర్పాటు చేయడానికి టిడిపి ఫ్లెక్సని బస్ స్టేషన్ ఆవరణలోనికి తీసుకువచ్చా సమాచారం అందుకున్న సిఐ నాగేంద్రప్రసాద్ సిబ్బందితో అక్కడికి వెళ్లి వైసిపి ఫ్లెక్సీ ని తొలగిస్తామని తర్వాత మీ ఫ్లెక్సీ ని కట్టుకోమని టిడిపి వర్గయులకు నచ్చచెప్పారు. అందుకు వారు అంగీకరించారు. కాగా మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య ఆదేశాల మేరకు సచివాలయ టౌన్ ప్లానింగ్ కార్యదర్శి పామర్తి జితేంద్ర,శానిటరీ ఇన్‌స్పెక్టర్ హరి కిషోర్ మున్సిపల్ సిబ్బందితోవైసిపి ఫ్లెక్సీనితొలగిస్తుండగా వైసీపీకి చెందిన వైస్ చైర్మన్ ఎండి కాజా అడ్డుకోవడంతో ఉద్దేక్త వాతావరణం నెలకొంది.ఫ్లెక్సీ నీ తొలగిస్తే చేతులు నరికేస్తానని కాజా సిబ్బందిని బెదిరించారు సిబ్బంది అక్కడ నుండి వెళ్లిపోయారు. అనంతరంటసిఐ నాగేంద్రప్రసాద్ ఖాజా తో పాటు వైసిపి నాయకులు కోమట్ల అనిల్ రౌతుల ప్రసాద్ తదితరులనుపోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లారు.స్టేషన్లో డిఎస్పి అబ్దుల్ సుభాన్ వైసిపి నాయకులకునచ్చజెప్పివైసిపి ఫ్లెక్సీ తొలగింప చేశారు. వైసిపి ఫ్లెక్సీని తొలగించిన తర్వాతటిడిపి వర్గీయులుటిడిపి ఫ్లెక్సీలు కట్టే ప్రయత్నం చేయగాశాంతి భద్రతలకు భంగం కలిగి అవకాశం ఉన్నందునరెండు రోజుల తర్వాతఫ్లెక్సీని కట్టుకోవాల్సిందిగా సీఐ సూచించడంతోటిడిపి వర్గీయులు అంగీక రించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పరసా. జితేంద్ర, కమ్మగంటి వెంకటేశ్వరరావు, వెలికట్ల ప్రసాద్, బళ్ళ సుబ్రహ్మణ్యం, సేనాపతి అజయ్, రిబ్బా పవన్ కుర్షిత్ బేగం, జనసేన నాయకులు సయ్యద్ షఫీ, పుల్లేటి.దుర్గారావు, చిరుగూరి కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : నగరంలో ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రానున్న రెండేళ్లలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచడం, తాగునీటి సమస్యను పరిష్కరించడం లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించి, కేంద్రం నుంచి రావలసిన నిదులు అమృత్ స్కీం కింద 15 ఆర్థిక సంఘం నిధులు తేవడానికి కృషి చేస్తాన్నామని ఎంపీ బాలశౌరి అన్నారు. మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదివారం సాయంత్రం స్థానిక 2వ డివిజన్ మాచవరంలో 500 కేఎల్ ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్ పనులు, 50వ డివిజన్ డ్రైవర్స్‌కాలనీలో 5 ఎంఎల్‌డి సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రానున్న రెండేళ్లలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచడం, తాగునీటి సమస్యను పరిష్కరించడం లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించి, కేంద్రం నుంచి రావాల్సిన నిదులు అమృత్ స్కీం కింద 15 ఆర్థిక సంఘం నిధులు తేవడానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ అమృత్ ఫేస్ 1 కింద 2014 19 మధ్య రూ. 16 కోట్ల తో చేపట్టిన మురుగునీటి శుద్ధి ప్లాంట్ పనులు గత ప్రభుత్వం మధ్యలో నిలిపివేయడం వలన రూ. 5 కోట్లు అదనంగా వ్యయం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, కూటమి ప్రభుత్వం సంపూర్ణంగా పూర్తిచేయడం జరుగుతుందని అన్నారు. కొద్దిపాటి వర్షానికే నగరంలో పలు ప్రాంతాలు ముంపుకు గురికావడం, గత పాలకులు ఐదేళ్లలో నగర అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని, దీని నివారణకు డ్రైనేజీలలో పూడికతీత పనులు చేపట్టి నట్లు తెలిపారు. మచిలీపట్నం లో డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్తు సమస్యల శాశ్వత పరిష్కారంతో పాటు నగరంలో గ్రీనరీ అభివృద్ధి చేసి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దటానికి అన్ని చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, పబ్లిక్ హెల్త్ డిఇ రాంప్రసాద్, స్థానిక డివిజన్ నాయకులు, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

కిరణ్ పాల్ కుటుంబానికి ఎంపీ పరామర్శ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : బెరాకా ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు సత్యన్నారాయణ, నగరంలోని బెరాకా మినిస్ట్రీస్ అధినేత డా. బిఎస్ కిరణ్ పాల్ తండ్రి మృతి వారి కుటుంబానికి తీరనిలోటని బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. కిరణ్‌పాల్ ను తల్లి భారతీని కుటుంబ సభ్యులను ఆదివారం వారి గృహంలో పరామర్శించారు. కిరణ్ పాల్ తండ్రి సత్యన్నారాయణ రాష్ట్ర వ్యాప్తంగా మంచి దైవ సేవకులుగా గుర్తింపు పొందారన్నారు. ఎందరికో ఆర్థిక సాయం అందించి మన ప్రాంతంలో దైవసాక్ష్యం అందించారని విన్నట్లు ఎంపి బాలశౌరి అన్నారు. ఈ కార్యక్రమంలో బందరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బండి రామకృష్ణ, జనసేన నాయకులు మాదివాడ రాము, 9వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొట్టె వెంకట్రావు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వంపుగడవల చౌదరి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని స్వచ్ఛ చల్లపల్లి రథసారధులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతి, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారిలు సూచించారు. స్వచ్ఛ చల్లపల్లి 3194వ రోజు కార్యక్రమంలో భాగంగా ఆదివారం తెల్లవారుజామున హైవేకు ఇరువైపులా మొక్కలు నాటారు. హైవేపైనా, వంతెనల వద్ద పేరుకున్న మట్టి, పచ్చగడ్డిని తొలగించి శుభ్రపరిచారు. స్వచ్ఛ కార్యకర్తలతో కలిసి వైద్య దంపతులు, సర్పంచ్లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మన కోసం మనం ట్రస్టు ఎనిమిదేళ్లుగా ప్రతి నెలా విరాళం అందిస్తున్న విశ్రాంత ఉపాధ్యాయుడు ప్రాతూరి ఉదయ శంకర శాస్త్రి ఈనెల విరాళం రూ.5వేలు డీఆర్కేకు అందచేశారు. చల్లపల్లికి ఏమాత్రం సంబంధంలేని శాస్త్రి గ్రామ దత్త పుత్రుడిగా మారి స్వచ్ఛ సేవలందిస్తూ తమవంతు ఆర్థిక సహకారం అందించటం పట్ల స్వచ్ఛ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక నిమ్మలతోటలోని సీయోను వృద్ధాశ్రమంలో ప్రాతూరి శాస్త్రి అన్నదానం చేశారు. తల్లి పుష్పావతి జ్ఞాపకార్థం అనాథ వృద్ధులకు అన్నదానం చేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌కు నమోదు

విశాలాంధ్ర-పెదపారుపూడి : సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు నేడు పామర్రు టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారని టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. ఈ విషయమై మండలంలోని అర్హత ఉన్న లబ్ధిదారులు తప్పక హాజరై దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

కూచిపూడి ఎస్ఐ బదిలీ

విశాలాంధ్ర-కూచిపూడి : పామర్రు సర్కిల్ పరిధిలోని కూచిపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐ టి శ్రీనివాస్ బదిలీ అయ్యారు. జిల్లాలో 23 మంది ఎస్ఐలనుబదిలీచేసిన కార్యక్రమంలో భాగంగా ఈయనకు కూడా బదిలీ జరిగింది.ఈ ఏడాది ఫిబ్రవరి 8నకూచిపూడి పోలీస్ స్టేషన్‌ఎస్సైగాబాధ్యతలు చేపట్టి ఆరు నెలల పాటు విధులు నిర్వహించిన శ్రీనివాస్.నువిఆర్.కి పంపారు. అవనిగడ్డ సర్కిల్ పరిధిలోని నాగాయలంక పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం. సుబ్రహ్మణ్యం ను కూచిపూడి కి బదిలీ చేస్తూ కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

కృష్ణాశ్రమంలో అమావాస్య అభిషేకాలు

విశాలాంధ్ర-కూచిపూడి : జిల్లాలోని ఆధ్యాత్మిక కేంద్రమైనమొవ్వ మండలం పెదముత్తేవి గ్రామం లోని శ్రీకృష్ణాశ్రమంలో ఆదివారం అమావాస్య అభిషేకాలు భారీగా జరిగాయి. ముము క్షజన మహా పీఠాధిపతులు ముత్తెవి గౌర కృష్ణ గురూజీ ఆధ్వర్యంలో కొనసాగిన ఈ కార్యక్రమానికి ఉభయ తెలుగు రాష్ట్రాలలోని పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆషాడ బహుళ అమావాస్య ఆదివారం కూడా కలిసి రావడంతో ఈ అమావాస్యకు ప్రత్యేకత సంతరించుకుంది. దీనితోఆశ్రమంలో పండగ వాతావరణం నెలకొంది. నాగేంద్ర స్వామికి క్షీరాభిషేకంను వేదమంత్రాల నడుమ నిర్వహించారు. ఈ అభిషేకానికి విశేషంగా తరలి వచ్చిన భక్తులు బారులు తీరి నాగేంద్ర స్వామి విగ్రహాలకు ఆవుపాలతో అభిషేకాలు నిర్వహించారు. అంతకు ముందుగా ఆశ్రమంలోని మూల విరాట్లకు విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వాసులు పలువురు పాల్గొన్నారు.

కొండలమ్మ దర్శనానికి తరలివచ్చిన భక్తులు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానము ఆదివారం సంధర్భంగా శ్రీ అమ్మవారిని సుమారు 15,000 మంది భక్తులు దర్శించుకొని శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనియున్నారు.శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా శ్రీ అమ్మవారి దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ కానూరి సురేష్ బాబు ఏర్పాట్లను పరిశీలించారు.

రక్షణ రంగంలో భారీగా పెరగనున్న ఎగుమతులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : రక్షణ రంగ ఎగుమతుల్లో భారతదేశం త్వరలో రూ. 50 వేల కోట్ల నుంచి రూ.80 వేల కోట్ల స్థాయికి ఎదిగే అవకాశం ఉందని భారత రక్షణ శాస్త్రవేత్త డాక్టర్ జీ.సతీష్ రెడ్డి అన్నారు. ఆదివారం అవనిగడ్డ గాంధీక్షేత్రంలో దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు 99వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండలి వెంకట కృష్ణారావు స్మారక తెలుగు వైభవ పురస్కారం అందుకునేందుకు విచ్చేసిన డాక్టర్ సతీష్ రెడ్డి, ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యూ దుర్గాప్రసాదరావు, ఆత్మీయ అతిధులు, విశ్రాంత న్యాయమూర్తులు జస్టిస్ గ్రంధి భవాని ప్రసాద్, జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, సిలికాన్ ఆంధ్ర వ్యవస్థాపకులు కూచిభోట్ల ఆనంద్, జమీన్ రైతు సంపాదకులు డోలేంద్ర ప్రసాద్, అవనిగడ్డ బస్టాండ్ సెంటరులో, గాంధీ క్షేత్రంలో మండలి వెంకట కృష్ణారావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ - సాయి సుప్రియ దంపతులు, తమ కుటుంబ సభ్యులతో కలిసి డాక్టర్ సతీష్ రెడ్డిని ఘనంగా సత్కరించి మండలి వెంకట కృష్ణారావు స్మారక తెలుగు వైభవ పురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ రెడ్డి ప్రసంగిస్తూ తెలుగు భాష వైభవం కోసం పాటుపడిన మహనీయులు మండలి వెంకట కృష్ణారావు అన్నారు. మండలి ఫౌండేషన్ ద్వారా ఈ పురస్కారం అందుకోవటం గర్వకారణం అన్నారు. రక్షణ పరిశోధన రంగంలో భారతదేశం ప్రపంచానికే నాయకునిగా ఎదుగుతోందన్నారు. రక్షణ పరిశోధన రంగంలో మనదేశం పూర్తి స్వావలంబన సాధించిందన్నారు. విద్యా రంగంలో 2023లో లక్షా 90 వేల పబ్లికేషన్స్ ద్వారా మనదేశం ప్రపంచంలో మూడవ స్థానంలో నిలిచిందన్నారు. 2023లో మనదేశంలో 24వేల మంది పీ. హెచ్.డీలు చేసారని, తద్వారా మనదేశం ప్రపంచంలో రెండో స్థానంలో నిలిచిందన్నారు. భారత్ తయారు చేసిన 155 ఎంఎం గన్ ఇప్పటికి ప్రపంచంలో మరే ఇతర దేశం దగ్గర లేదన్నారు. ఈ ప్రాంతంలో నిమ్మకూరులో ఏర్పాటు చేసిన బెల్ కంపెనీ ద్వారా త్వరలో ప్రపంచానికి ఎగుమతులు ఉంటాయన్నారు. నాగాయలంక మండలం గుల్లలమోద క్షిపణి పరిశోధన కేంద్రం త్వరలో సాకారం అవుతుందన్నారు. ముఖ్య అతిధి రాకెట్ తయారీకి భారతదేశం మార్గదర్శి అనే గుర్తింపు రావటం గర్వకారణం అన్నారు. దేశ కీర్తి ప్రతిష్టలు ఇనుమడించే స్థాయిలో డాక్టర్ సతీష్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. మనదేశ రక్షణ వ్యవస్థను అభివృద్ధి చెందిన దేశాల స్థాయికి చేర్చిన అబ్దుల్ కలాం స్థాయి వ్యక్తి సతీష్ రెడ్డి అన్నారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ గుల్లలమోద రక్షణ పరిశోధన కేంద్రం ఏర్పాటుకు కృషి చేసి తద్వారా ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి బాటలు వేయాలని డాక్టర్ సతీష్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

టీడీపీలోకి కొడాలి ప్రదాన అనుచరుడు దుక్కిపాటి ?

విశాలాంధ్ర-గుడివాద : మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ప్రదాన అనుచరుడు దుక్కిపాటి శశిభూషణ్ వైసీపీ పార్టీని వీడి టీడీపీలోకి చేరనునన్నట్లు విశ్వసనీయ సమాచారం. కొడాలినాటి కాలంగా వైసిపి శ్రేణులకు అందుబాటులో లేకుండా ఉంటున్నారు. రాజకీయ నాయకులు ఎపుడు ఒకే పార్టీలో ఉండరనేది జగమేరిగిన సత్యం దానికి ఎవరు అతీత్తులు కాదు. ప్రతి చిన్న విషయానికి తనదైన బాణిలో ఎదుటి పార్టీకి చెందిన నాయకులపై విరుచు కుపడేతుండే నాని పార్టీ నాయకు లకు కష్టం వచ్చిన పట్టించుకోకపోవడంతో వైసిపిలో భయాందోళనకు గురవుతున్నారు. జగన్‌ని టార్గెట్ చేసి మాట్లాడుతున్న వాటికి కనీసం కౌంటర్ ఇచ్చే పరిస్థితిలో కూడ ఎవరులైకపోవడం శోచనీయం. కౌంటింగ్ అయిన తరువాత కనీసం గుడివాడ నియోజకవర్గంలో ఒక్క కర్యక్రమం లో కూడా కనబడని కొడాలి నాని ప్రదాన అనుచరుడు దుక్కిపాటి శశిభూషణ్ తర్వలో టిడిపిలోకి వెళ్ళుతున్నట్లు సమాచారం. రాజకీయ పార్టీలో ఎవరు ఏ పార్టీలో ఉంటారో కూడ తెలియని ప్రరిస్థితి నేటి రాజకీయల్లో ఎక్కువగా కనబడుతుంది. దుక్కిపాటి టిడిపిలోకి వస్తే పాత టిడిపి నాయకులు ఎంతవరకు కలసి పనిచేస్తారో వేచి చూడాల్సిందే.

సుప్రీం తీర్పు సామాజిక న్యాయస్ఫూర్తికి నిదర్శనం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం అని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపకుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ తెలిపారు.అదివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ తీర్పు సామాజిక న్యాయం స్ఫూర్తి కలిగిన తీర్పుగా భావిస్తున్నాం అన్నారు.ఇప్పటికైనా దళితుల మధ్య ఉన్న వైషమ్యాలు విడనాడి అందరూ సమిష్టిగా సంఘటితంగా అంబేద్కర్ కలగన్న రాజ్యం కోసం పోరాడాలిఅని పిలుపు నిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్లు ఏబిసిడిలుగా వర్గీకరించాలని ఎమ్మార్పీఎస్ గతం 30 సం.ల పోరాటంలో ఎంతోమంది కార్యకర్తలు ఆత్మ బలిదానాలు చేయటమే కాకుండా వేలాదిమంది కార్యకర్తలు జైలు పాలయ్యారన్నారు.సుదీర్ఘ పోరాటం నేపథ్యంలో ఎట్టకేలకు న్యాయవ్యవస్థ ద్వారా వర్గీకరణ అంశం పరిష్కారం కావడం సంతోషదాయకం అన్నారు. సుప్రీంకోర్టులో చేసిన న్యాయ పోరాటంలో ముందు వరుసలో ఉన్న పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు.సుప్రీంకోర్టు తీర్పును పరిగణలోకి తీసుకుని ఎస్సీ రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పిన తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు అలాగే మన రాష్ట్రంలో కుడా అమలే చేయాలన్నారు.ఎస్సీ వర్గీకరణ విషయంలో సానుకూలంగా ఉన్న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటాన్ని మా అదృష్టంగా భావిస్తున్నాము అన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సైతం సుప్రీంకోర్టు తీర్పుపై తన స్పందన తెలియజేయాలి లేని పక్షంలో ఆయన వర్గీకరణకు వ్యతిరేకమని మాదిగలంతా భావించాల్సి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఐకమత్యంగా మెలగాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : విద్యార్థిని విద్యార్థులు స్నేహం యొక్క విలువలు తెలుసుకొని ఐక్యమత్యంగా స్నేహపూర్వకంగా ఉండాలని ఈడేపల్లి శాఖా గ్రంధాలయ నిర్వహకురాలు కోన వెంకటేశ్వరమ్మ అన్నారు. ఈడేపల్లి శాఖాగ్రంధాలయంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న చదువు అంటే మాకు ఇష్టం కార్యక్రమంలో పిల్లలతో పుస్తకాలు చదివించి, క్యారమ్స్ వంటి ఆటలు ఆడించిన అనంతరం తుమ్మల వరప్రసాద్ పిల్లలకుకథలుచెప్పి, పిల్లలతో శ్లోకాలు పద్యాలు చదివించిన అనంతరం స్నేహితుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేయించి, ఒకరికొకరు తినిపించుకుని హుషారుగా ఫ్రెండ్షిప్ బాండ్లు కట్టుకుని ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.

తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదే

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆస్తులున్నా లేకున్నా తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదేనని న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు సాయి వినయ్ కుమార్ అన్నారు. ఆదివారం విజయవాడ వన్‌టౌన్‌లోని న్యూ జనరేషన్ కార్యాలయంలో స్నేహితుల దినోత్సవం వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి స్నేహితులు ఎవరైనా ఉన్నారంటే అది తల్లే అన్నారు. పుట్టుకకు కారణమైన తల్లిదండ్రులను గౌరవించాల్సిన అవసరం పిల్లలపై ఉందన్నారు. తల్లిదండ్రుల కూడా పిల్లలు బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. అనంతరం పిల్లల చేత తల్లిదండ్రులకు రాఖీ రక్షాబంధన్ కట్టి స్నేహితుల దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్వతంత్ర బీసీ ఉద్యమ నిర్మాణం చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో కొన్ని బి.సీ సంఘాల అధిపత్య కులాలు, రాజకీయ పార్టీలను ఎన్నికల్లో బలపరుస్తూ బి.సీ రాజ్యాధికార సామాజిక న్యాయానికి తీరని నష్టం కలిగిస్తున్నాయని ఇటువంటి పరిస్థితుల్లో బీసీలోని ఇతర వర్గాలకు ప్రయోజనం కలగాలి అంటే స్వతంత్ర బీసీ ఉద్యమ నిర్మాణం చేయాలని సామాజిక ఉద్యమకారుడు (హైకోర్టు న్యాయవాది) వ.కోటేశ్వరరావు(వైకే) పిలుపు నిచ్చారు. ఆదివారం గాంధీనగర్ లోని ప్రెస్‌క్లబ్‌లో స్వతంత్ర బి.సీ ఉద్యమ నిర్మాణం చేయాలని కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.దీనికి అధ్యక్షత వహించిన వైకే మాట్లాడుతూ స్వతంత్ర బి.సీ ఉద్యమ ఆవశ్యకత గురించి గత ఎన్నికల సందర్భంలో గానీ అంతకు ముందు గానీ బి.సీలు ఒక స్వతంత్ర రాజకీయ శక్తిగా ఎదగలేక పోవ దాన్ని కొన్ని బి.సీ సంఘాలు ఆధిపత్య కులాల పార్టీలకు పనిచేసిన తీరుతెన్నెలను వైఖరినీ వివరించారు.చర్చల్లో పాల్గొన్న ప్రతినిధులు స్వతంత్ర బి.సీ ఉద్యమం లేకుండా బి.సిలకు ఎన్నటికీ రాజ్యాధికారం రాదు కనుక ఇప్పటినుండి అయినా స్వతంత్ర బి.సీ నిర్మాణం వైపుగా సాగిపోవాల్సిందేనని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమం నిర్వహణకై 21 మందితో ఒక ఆర్గనైజేషన్ కమిటీ ఎన్నుకున్నారు. స్వతంత్ర బి.సీ ఉద్యమ భావజాలాన్ని విస్తృతంగా బి.సి ప్రజానికంలోకి తీసుకువెళ్లేందుకై సెప్టెంబర్ 14,15 తేదీలలో రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో నగర బి.సీ నాయకులు నమ్మి అప్పారావు,బి.సీ ప్రతినిధులు పి.వి రమణయ్య, వీరవల్లి శ్రీనివాసరావు, కే.సుబ్రహ్మణ్యం, పితా రమేష్, పెండ్యాల నారాయణ, భాస్కర్ గౌడ్,సూరిబాబు,బొబ్బిలి సూర్యనారాయణ,ఎర్రాకుల తులసి రామ్, సీ.శంకర్, రేణుకా దేవి,శిరీష, సి.హెచ్ పద్మ, సూరిబాబు పాల్గొన్నారు.

శైలజకు జంధ్యాల పురస్కారం

విశాలాంధ్ర-గుడివాద : జంధ్యాల పాపయ్య శాస్త్రి సాహిత్యం ఆబాలగోపాలనికి అర్థమయ్యే విధంగా సరళంగా ఉంటుందని డాకొడాలి సోమసుందరరావు పేర్కొన్నారు. తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రాజేంద్రనగర్ శాఖా గ్రంథాలయంలో కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సోమసుందరరావు మాట్లాడుతూ తెలుగువారి ప్రతి ఇంట జంధ్యాల రచించిన ఘంటసాల ఆలపించిన పుష్పవిలాపం ఈనాటికీ సుమధురంగా వినబడుతుందన్నారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయురాలు పి.వెంకటశైలజకు జంధ్యాల పాపయ్య శాస్త్రి స్ఫూర్తి పురస్కారం 2024ను అందజేశారు. కార్యక్రమంలో నందివాడ మండల విద్యాశాఖాధికారి గూడపాటి దేవిడ్‌రాజు, మాజీ డైట్ కాళాశాల ప్రిన్సిపల్ ఎమ్.వి.జి ఆంజనేయులు, మానవతా జిల్లా అధ్యక్షురాలు దండమూడి జయలక్ష్మి, త్రిభాషా కవి హెచ్.ఆర్ చంద్రం, మోకా మాధవరావు, నూలు సాంబశివరావు, దుగ్గిరాల ఆనందమోహనబోస్, ఆర్‌వివిఎల్ నరసింహారావు, వసుధ బసవేశ్వరరావు, గొల్లేరు శ్రీనివాసరావు, మట్టా రాజా, తదితరులు పాల్గొన్నారు.

ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యుల రాజీనామా

- ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో రాజీనామాలకు ఆమోదం
- ఎన్నికలు పూర్తయ్యే వరకు కార్యక్రమాల నిర్వహణ కోసం కమిటీ నియామకం

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ఆరుగురు అపెక్స్ కౌన్సిల్ సభ్యులు చేసిన రాజీనామాలను ఆదివారం విజయవాడలోని ఓ హోటల్ లో నిర్వహించిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో (ఎస్.జీ.ఎం) ఆమోదించారు. ఏసీఏ అధ్యక్షుడు పి. శరత్ చంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు పి.రోహిత్ రెడ్డి, కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి రాకేష్, ట్రెజరర్ ఎ.వి.చలం, కౌన్సిలర్ పురుషోత్తం చేసిన రాజీనామాలను ఆమోదించారు. ఎన్నికల నిర్వహణ పూర్తయ్యే వరకు రోజు వారీ కార్యక్రమాల నిర్వహణ కోసం ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని నియమించారు. ఇందులో మాంఛో ఫెర్రర్, మురళీ మోహన్, ఆర్.వి. ఎస్.కె.రంగారావులను నియమిస్తూ ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర మాజీ ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), విశాఖపట్నం నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తో పాటు వివిధ జిల్లాలకు చెందిన క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, క్లబ్ మెంబర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ: మొగల్రాజపురం సెక్షన్, మహాత్మా గాంధీ ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రం, 11కేవీ శివగిరి ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తులు,నిర్వహణ నిమిత్తం వివిధ ప్రాంతాలలో సోమవారం ఉదయం 8 నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఏపీసీపీడీసీఎల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజనీరు బీవీ సుధాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపి వేయు ప్రాంతాలు : గుమ్మడి వారి వీధి, శివాలయం వీధి, గుమ్మడి తోట, బోయపాటి మాధవరావు వీధి, బందెలదొడ్డి, సీఎస్ఐ చర్చి ఏరియా, కమిలి బాబా ఆశ్రమం ఏరియా, శివగిరి తదితర ప్రాంతాలు ఉన్నారు. ఆయా ప్రాంత విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

ఏఐటీయూసీ సమావేశాలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: సెప్టెంబరు 1, 2, 3 తేదీల్లో విశాఖపట్టణంలో జరుగనున్న ఏఐటీయూసీ జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర సమితి సభ్యుడు ఎం.త్యాగరాజు పిలుపునిచ్చారు. విస్సన్నపేటలో ఏఐటీయూసీ కార్మికులతో కలసి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై తీసుకోవలసిన పోరాట కార్యక్రమం, కార్మిక ఉద్యమాల ద్వారా సాధించుకోవలసిన పలు హక్కులపై ఈ సమావేశాల్లో చర్చించటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా లక్షలాది మంది కార్మిక సోదరులతో విశాఖలో పెద్దఎత్తున ప్రజాప్రదర్శన జరుగనుందని ఆయన పేర్కొన్నారు. కార్మిక సోదరులంతా ఈ సభలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

టీం రెడీ...!

- విజయవాడ నాలుగు జోన్లలో సీఐ పోస్టింగ్‌లు కొలిక్కి
- ఇప్పటికే 7 స్టేషన్లకు సీఐల నియామకం
- మరో ఆరు స్టేషన్ల లిస్టు కూడా రెడీ!
- నేడో, రేపో రెండో జాబితా విడుదల

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: సార్వత్రిక ఎన్నికల అనంతరం విజయవాడ నగరంలో లా అండ్ ఆర్డర్ సీఐ పోస్టింగ్‌ల వ్యవహారం దాదాపు కొలిక్కివచ్చింది. విజయవాడలోని నాలుగు జోన్ల పరిధిలో 13 పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. వీటిలో ఏడు స్టేషన్లకు సీఐలను నియమిస్తూ రెండు రోజుల కిందటే పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. వారిలో వెస్ట్ జోన్ పరిధిలోని భవానీపురం స్టేషన్‌కు ఉమామహేశ్వరరావును, వన్‌టౌన్ స్టేషన్‌కు గురుప్రకాష్‌ను నియమించారు. సౌత్ జోన్ పరిధిలోని గవర్నర్‌పేటకు ముత్యాల సత్యనారాయణను, సెంట్రల్ జోన్ పరిధిలోని పటమటకు పవన్ కిషోర్‌ను, మాచవరం స్టేషన్‌కు ప్రకాష్, నార్త్ జోన్ పరిధిలోని అజిత్‌సింగ్‌నగర్ స్టేషన్‌కు శివాజీ, నున్న స్టేషన్‌కు కృష్ణమోహన్‌లను నియమించారు.

రెండో జాబితాలో...

వెస్ట్ జోన్ పరిధిలోని ఇబ్రహీంపట్నం స్టేషన్‌కు కొండలరావు పేరు దాదాపు ఖరారైనట్లు తెలిసింది. టూ టౌన్ స్టేషన్‌కు మాత్రం ముగ్గురు పోటీపడుతున్నట్లు తెలిసింది. వారిలో గతంలో ఇక్కడ పనిచేసిన సీఐ ఉమర్, మరొకరు కాగిత శ్రీనివాసరావు, లక్ష్మీ నారాయణ ఉన్నారు. టూ టౌన్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా మైనారిటీలు ఉండటం వల్ల ఇక్కడ మైనారిటీ సీఐని నియమించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈసారి ఎవరికి పోస్టింగ్ లభిస్తుందనే విషయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక సౌత్ జోన్ పరిధిలోని కృష్ణలంకకు నాగరాజు, ఎస్ఆర్ పేటకు నగరంలోనే పని చేస్తున్న ఓ ట్రాఫిక్ సీఐ, సెంట్రల్ జోన్ పరిధిలోని గుణదల స్టేషన్‌కు ఓ సీఐ ప్రయత్నిస్తున్నారని తెలిసింది. నార్త్ జోన్ పరిధిలోని సత్యనారాయణపురం స్టేషన్‌కు నాగమురళి పేరు ఖరారు చేసినట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఒకటి, రెండు రోజుల్లో వెలువడే అవకాశం ఉంది.

పోరాటాలకు సిద్ధంగా ఉండాలి

విశాలాంధ్ర-తిరువూరు: మండల కమిటీలు నగర కమిటీలు వార్డు శాఖా కమిటీలు ఏర్పాటు చేసుకొని స్థానిక సమస్యలపై పోరాటానికి సిద్ధంగా ఉండాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పిలుపునిచ్చారు. సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ అధ్యక్షతన ఆదివారం సుంకర వీరభద్రరావు భవనంలో సీపీఐ కార్యాలయంలో ఆదివారం తిరువూరు నియోజకవర్గ సమితి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ప్రతి గ్రామాలలోనూ గ్రామ కమిటీ నిర్వహించి గ్రామాల సమస్యలపై పోరాటం చేయాలని సమితి సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ మాట్లాడారు. రాబోయే కాలంలో సీపీఐ గ్రామస్థాయిలోనూ మండల స్థాయిలోనూ మున్సిపాలిటీలో వార్డుల శాఖలోనూ ప్రత్యేక స్థానాన్ని కల్పించుకొని పంచాయితీ ఎలక్షన్ సమయానికి ముందుండి వారి సత్తా చాటుకోవాలని తెలియజేశారు. అలాగే నాలుగు నియోజకవర్గంలో శాఖలను పటిష్టం చేయాలని తెలియజేశారు. ఎటువంటి ప్రజా సమస్యలు ఉన్న ముందుడుగు ఉంటూ ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు మీకు దోనేపూడి శంకర్ ఎప్పుడు అండగా ఉంటానని తెలియజేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని ప్రతి ఒక్క కార్యకర్త ఓ శక్తి లా మారాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూము కృష్ణయ్య, సహాయ కార్యదర్శి బుద్ధి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుకూరు వెంకటేశ్వర్లు, నియోజకవర్గ కార్యదర్శి ఎస్.కె నాగుల్ మీరా, మండల కార్యదర్శి నృసింహాద్రి వనమాలి, షేక్ సుభాని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎస్.కే నాగుల్ మీరా (కార్పెంటర్), ఏఐటీయూసీ తిరువూరు నియోజకవర్గ అధ్యక్షులు, విస్సన్నపేట మండల కార్యదర్శి ఎం త్యాగరాజు, గంపలగూడెం మండల కార్యదర్శి ఉన్నం సాంబశివరావు, ఏ కొండూరు మండల కార్యదర్శి మేకల డేవిడ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడిపై దాడి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిపై కొందరు ప్రత్యర్థులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన శనివారం రాత్రి జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు మండలం కొనకంచి క్రాస్ రోడ్ వద్ద జరిగింది. నవాబుపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ సీనియర్ నాయకులు గింజుపల్లి శ్రీనివాస్ పై కొందరు తెలుగుదేశం పార్టీకి చెందినవారు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దాడిలో గింజుపల్లి శ్రీనివాస్ తో పాటు అడ్డు వచ్చిన పలువురు గాయపడ్డారు. తీవ్ర గాయాలైన గింజుపల్లి శ్రీనివాస్ గారిని మెరుగైన వైద్యం కోసం విజయవాడ సన్రైజ్ హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను గారు ఆదివారం విజయవాడలోని సన్ రైజ్ హాస్పటల్ కి వెళ్లి పరామర్శించారు. నిందితుల్ని కఠినంగా శిక్షించాలని పోలీసు వారిని డిమాండ్ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

విశాలాంధ్ర -విజయవాడ (చిట్టినగర్): అన్ని దానాలలోకన్నా విద్యాదానం మిన్న అని ఎన్ టిపిఎల్ జనరల్ మేనేజర్ వి రామచంద్రరావు అన్నారు. ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ విజయవాడ 1 టౌన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో డైరెక్టర్ చిన్నం కోటేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం జరిగిన కార్యక్రమంలో పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాల్యా సాయి చరణ్(574), గొట్టేటి హాసిని(582), తుంపల్లి షాలోమ్ రాజు(545), ఐషాహ్ ఫరాహ్(578), కర్రి మనోజ్ కుమార్(577), చెట్ల భానుశ్రీ(552), బిల్లా కేవియర్ బెండిక్ట్(583) టెన్త్ విద్యార్థులకు రూ.5 వేలు చొప్పున, బిల్లా జాయ్స్(931) ఇంటర్ విద్యార్థికి రూ.7500 చొప్పున ఉత్తమ ఫలితాలు సాధించిన 8 మందికి మొత్తంగా రూ.42,500 ప్రతిభాపురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీబీ కమిటీ సభ్యులు వి రామచంద్రరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత చదువులకు ఆటంకం రాకుండా ప్రగతి బాటలో ముందుకెళ్లేందుకు, సమాజ మార్పుకు నాంది పలికేందుకు సహకారాన్ని అందిస్తున్నామని ఆయన తెలిపారు. జోనల్ మేనేజర్ సి హెచ్ వి ఆర్ సుబ్రహ్మణ్యం, బ్రాంచ్ మేనేజర్ సిహెచ్ సత్యనారాయణ, సభ్యులు నార్ల మాలతి, సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ ప్రసంగించారు. ముందుగా బ్యాంకు కమిటీ సభ్యులు ఆర్ పిచ్చయ్య, చంద్ర నాయక్ అభ్యుదయ గేయాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లితండ్రులు, సభ్యులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

యామినీ మృతి నృత్య రంగానికి తీరని లోటు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : పద్మ విభూషణ్ యామినీ కృష్ణమూర్తి(83)భారతదేశం గర్వించదగిన నృత్యకారిణి అమె లేని లోటు నృత్య కళారంగంలో ఎవరు తీర్చలేరు అని మాజీ రాష్ట్ర సమాచార కమీషనర్ ఐలాపురం రాజా తెలిపారు. తెలుగింట పుట్టి తెలుగు నాట్యకళకే విశ్వవ్యాప్త ఖ్యాతిని ఆర్జించారని,ఒక నర్తకి కంటే ఎక్కువ ఆమె నృత్యం యొక్క ఎన్సైక్లోపీడియా, సంప్రదాయం యొక్క భాండాగారం స్ఫూర్తికి దారితీసిందన్నారు. యామిని కృష్ణమూర్తి కొంతకాలం నుండి అనారోగ్య ఇబ్బందులతో ఢిల్లీ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. కూచిపూడి, భరతనాట్యం, ఒడిస్సి నాట్యాలలో ఎన్నో ప్రదర్శనలు చేశారు. కర్ణాటక సంగీతంలోనూ అద్భుతంగా రాణించారు.భావోద్వేగంగా పాడుతూ నృత్యం చేయడంతో ఆమెకు అమోఘమైన పేరు వచ్చింది.ఆమె మరణం నాట్యరంగానికి ఎప్పటికీ పూరించలేని శూన్యాన్ని మిగిల్చిందన్నారు.ఆమెను నటరాజ్ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ద్వారా 2015 లో విజయవాడ లో జరిగిన అమరావతి నృత్యోత్సవలో జీవన సాఫల్య పురస్కారం అందచేయటం జరిగిందన్నారు.ఆమె నృత్యం రాబోయే తరాలకు స్ఫూర్తినివ్వాలలన్నారు.ఆమె విద్యార్థులు,నాట్యా ప్రదర్శనల విలువలు ద్వారా ఆమె వారసత్వం కొనసాగుతుందని తద్వారా అభిమానులు అందరూ ఓదార్పు పొందుతాము అన్నారు.ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడిని కోరుకుంటున్నా అని సంతాపం తెలిపారు.

అవయవ తొలగింపు నివారణపై 'వాకథాన్'

విశాలాంధ్ర-విజయవాడ: జాతీయ వాస్కులర్ డే సందర్భంగా, అవయవ తొలగింపు నివారణ రక్త నాళ (వాస్కులర్) ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించటం కోసం వాస్కులర్ సొసైటీ ఆఫ్ ఇండియా (వీఎస్ఐ) విజయవాడలో వాకథాన్‌ను నిర్వహించింది. ఈ వాకథాన్‌లో 300 మందికి పైగా నగరవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందిరా గాంధీ స్టేడియం వద్ద ఈ వాక్ జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వాస్కులర్ సొసైటీ ఆఫ్ ఇండియా సెక్రటరీ డాక్టర్ తపిష్ సాహు మాట్లాడుతూ, "అవయవ తొలగింపు రహిత భారతదేశం కోసం కృషి చేస్తూ, సమగ్ర వాస్కులర్ ఆరోగ్య సంరక్షణ కార్యాచరణను ఏర్పాటు చేయడం ద్వారా సమాజ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం తమ లక్ష్యం అన్నారు. ఈ వాక్‌థాన్ వాస్కులర్ హెల్త్ ప్రాముఖ్యతను వెల్లడించటమే కాకుండా మార్పును నడిపించడంలో సంఘం శక్తిని కూడా నొక్కి చెబుతుందన్నారు. హై బ్లడ్ షుగర్, హైపర్‌టెన్షన్, అధిక కొలెస్ట్రాల్ వంటి ప్రమాద కారకాలను నిర్వహించడానికి అవగాహన, నివారణ చర్యల క్లిష్టమైన అవసరాన్ని ఇది వెల్లడి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన డాక్టర్ కిరణ్ మాకినేని, డైరెక్టర్, వాస్కులర్ సర్జరీ విభాగం, పీపుల్స్ క్లినిక్, విజయవాడ మాట్లాడుతూ "దీర్ఘకాలిక వాస్కులర్ సమస్యలు బొటన వేలు, పాదాలు, కాళ్ళలో కణజాల క్షీణత (నెక్రోసిస్) కు దారితీయవచ్చు, తరచుగా అవయవ తొలగింపు మాత్రమే ఏకైక మార్గంగా ఉంటుందన్నారు.

ఆదర్శ నేత వెంకట కృష్ణారావు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మాజీ ఎంపీ, మాజీ మంత్రి దివంగత మండలి వెంకటకృష్ణారావు 99 వ జయంతి కార్యక్రమాన్ని విజయవాడ వన్‌టౌన్ కాళేశ్వరరావు మార్కెట్లో ఘనంగా నిర్వహించారు. మండలి వెంకటకృష్ణారావు సామాజిక వికాస కేంద్రం, నేషనల్ ఫ్రూట్ హాకర్స్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వికాస కేంద్రం అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండలి వెంకటకృష్ణారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నరహరిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ ప్రముఖ గాందేయ వాది, ప్రపంచ తెలుగు మహాసభల ఆరాధ్యుడు, దివిసీమ గాంధీగా కొనియాడబడిన మండలి వెంకటకృష్ణారావు ఆదర్శ నీయుడన్నారు. దివిసీమ ఉప్పెన సమయంలో మండలి వెంకటకృష్ణారావు చేసిన సేవా కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా కొనియాడ పడ్డాయని గుర్తు చేశారు. నేటితరం రాజకీయ నాయకులు మండలి వెంకటకృష్ణారావును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన సేవలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ సందర్భంగా పేదలకు, మార్కెట్లోని ప్రజలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది కండెల వరప్రసాద్, వికాస కేంద్రం సభ్యులు పారా రాజు, గాలి గురవయ్య, కలుకూరి రాజు, కిరికిటి కొండ, తడిక మల్ల వెంకటేశ్వరరావు, పైడిపల్లి బాబు, రమణ, లైట్ల జానీ, షేక్ మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ పనులు వేగవంతం

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అన్న క్యాంటీన్‌ల పునఃనిర్మాణం పనులు సత్వరమే పూర్తి చేసి త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం. ధ్యానచంద్ర సంబందిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ పర్యటనలో భాగంగా పటమట, కృష్ణలంకలోని అన్న క్యాంటీన్లను ఆదివారం పరిశీలించారు. అనంతరం పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంను పరిశీలించి స్థానికులతో మాట్లాడుతూ నగరపాలక సంస్థ కల్పించిన సదుపాయాలు ఏవిదంగా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. స్టేడియంలో నెలకొన్న మరమ్మతులను త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కృష్ణలంకలోని అమరజీవి పొట్టి శ్రీరాములు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల బయట గ్రీనరీ పెంచాలని, పారిశుధ్య నిర్వహణ పక్కాగా నిర్వహించాలని సూంబందిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ ఎస్.శివరామకృష్ణ, డిప్యూటీ సిటీ ప్లానర్ జూబిన్ చీరన్‌రాయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ.సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబుశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాల ప్రాధాన్యతను గుర్తించాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : తల్లిపాలు శిశువునకు తొలి ఆరోగ్య టీకాలా పనిచేస్తుందని ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రష్టు సిఈవో లక్ష్మి శ్యా పేర్కొన్నారు.ఆదివారం ఉదయం అఖిల భారత పిల్లల వైద్య నిపుణుల మండలి కృష్ణా జిల్లా వైద్య మండలి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాల అవగాహన నడకను అయన లాంఛనంగా ప్రారంభించారు. తల్లిపాల అవగాహననడకలో వివిధ వైద్య సంస్థల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఐఎమ్ఎ హాలు నుండి నడక ప్రభుత్వ ఆస్పత్రి వరకు కొనసాగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తల్లి పాలు మాత్రమే చంటిబిడ్డకు అమృతంలా అవసరం అవసరం అవుతాయన్నారు. అంతరాన్ని తగ్గిద్దాం, తల్లులందరు తల్లిపాలు ఇచ్చేలా మద్దతిద్దాం అనే నినాదంతో జరుగుతున్న తల్లిపాల వారోత్సవాలను అందరూ విజయవంతం చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య విషయంలో ప్రాధాన్యత అధికంగా ఇస్తోందన్నారు.ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రష్టు ద్వారా బ్రెస్ట్ క్యాన్సర్ రుగ్మాత నివారణ చికిత్సకు సాయం అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో అఖిలభరత పిల్లల వైద్యానిపుణుల మండలి కృష్ణా విభాగ అధ్యక్షురాలు డాక్టర్ యలమంచిలి సంధ్యా, కార్యదర్శి డాక్టర్ వి శ్రీదేవి,ఐఎమ్ఎ విజయవాడ ప్రెసిడెంట్ డాక్టర్ చలసాని ప్రమోద్,డాక్టర్ వెల్లంకి శ్రీదేవి,డాక్టర్ సంఘమిత్ర,డాక్టర్ పీవీ దుర్గరాణి, డాక్టర్, డాక్టర్ చందన తదితరులు ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.

అక్రమ వ్యాపారంపై పోరాటానికి అంతర్జాతీయ సహకారం తప్పనిసరి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆసియా సెక్యూరిటీ, యాంటీ కౌంటర్‌ఫీటింగ్, ట్రేడ్‌మార్క్ అండ్ బ్రాండ్ ప్రొటెక్షన్ పేరిట ఇటీవల నిర్వహించిన సదస్సులో ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ ఇల్లిసిట్ ట్రేడ్ ప్రివెన్షన్ హెడ్ రోడ్నీ వాన్ డోరెన్ మాట్లాడుతూ, ఈ ముప్పును అరికట్టేందుకు, కఠినమైన నియంత్రణ, చట్టాలను జారీ చేయడంతో పాటు అక్రమ వాణిజ్యాన్ని ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ సహకారం మూలస్తంభంగా ఉంటుందని అన్నారు. అక్రమ వ్యాపారం, నకిలీలకు వ్యతిరేకంగా పోరాటంలో సహకారం, ఐక్యత శక్తి అనే అంశంపై ఈ సదస్సు దృష్టి సారించింది. ప్రభుత్వం, బ్రాండ్‌లు, సమాజంపై అక్రమ వ్యాపారం చూపించే ప్రభావం గురించి చర్చించే బ్రాండ్ యజమానులు, నియంత్రకాలు, చట్టాన్ని జారీ చేసే ఏజెన్సీలు, ప్రభుత్వం, విధాన రూపకర్తలు, భద్రతా పరిష్కారాలను చూపించే నిపుణుల భాగస్వామ్యంతో ఈ సదస్సును నిర్వహించారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి ప్రతి వారం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు నగరంలోని జోనల్ కమిషనర్ కార్యాలయాల్లో కూడా జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సోమవారం రుగుతుందని నగరపాలక సంస్థ హెచ్ఎం.ధ్యానచంద్ర ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ధరఖాస్తు రూపంలో అందించాలని, నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న మూడు సర్కిల్ కార్యాలయాల్లో కూడా తమ అర్జీలని సంబందిత అధికారులకు అందజేయాలని తెలిపారు.

శ్రీనివాస్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : వైసీపీ నాయకుడి పై కొందరు ప్రత్యర్థులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన శనివారం రాత్రి జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు మండలం కొనకంచి క్రాస్ రోడ్ వద్ద జరిగింది. నవాబుపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ సీనియర్ నాయకులు గింజుపల్లి శ్రీనివాస్ పై కొందరు తెలుగుదేశం పార్టీకి చెందినవారు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దాడిలో గింజుపల్లి శ్రీనివాస్ తో పాటు అడ్డు వచ్చిన పలువురు గాయపడ్డారు. తీవ్ర గాయాలైన గింజుపల్లి శ్రీనివాస్ ని మెరుగైన వైద్యం కోసం విజయవాడ సన్ రైజ్ హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఆదివారం విజయవాడలోని సన్ రైజ్ హాస్పటల్ కి వెళ్లి పరామర్శించారు. నిందితుల్ని కఠినంగా శిక్షించాలని పోలీసు వారిని డిమాండ్ చేశారు.

సినీ నిర్మాత ఉప్పలపాటి మృతికి సంతాపం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : సుప్రసిద్ధ చలనచిత్ర నటుడు ఘట్టమనేని కృష్ణ బావ, ప్రఖ్యాత చలనచిత్ర నిర్మాత ఉప్పలపాటి సూర్యనారాయణబాబు మృతికి పలువురు తమ సంతాపాన్ని వెలిబుచ్చారు. తెలుగు కళావాహిని ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం కవిత పూర్ణానందం రూమ్ నెంబర్ 2 కళా సంస్థల కార్యాలయంలో ఉప్పలపాటి సంతాప సభ జరిగింది. కళావాహిని వ్యవస్థాపక అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు నివాళులర్పించి మాట్లాడుతూ విజయవాడ నగరంలో ఉంటూ నగరంతో అనుబంధాన్ని పెనవేసుకున్న వ్యక్తి ఉప్పలపాటి అని అన్నారు. అత్యధిక శాతం తెలుగులో చిత్రాలు నిర్మించగా కన్నడ, హిందీ భాషలలో రెండు చొప్పున చిత్రాలు నిర్మించారన్నారు. టిడిపి ఆవిర్భావ సమయంలో రాజకీయాల ప్రవేశం కూడా జరిగిందన్నారు.

చేనేతల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర- నందిగామ: నందిగామ రైతు పేటలో గల కంచర్ల సుబ్బారావు భవన్ (యుటిఎఫ్ కార్యాలయం)లో నందిగామ నియోజకవర్గ చేనేత పద్మశాలి సేవా సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని చందర్లపాడు, నందిగామ, వీరులపాడు,కంచికచర్ల మండలాల్లో వివిధ గ్రామాల్లోనివసిస్తున్న పద్మశాలి చేనేతల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చేనేత వృత్తిదారులు ఎదుర్కొనుచున్న సమస్యలపై చర్చించడం,అనంతరం నూతన కార్యవర్గం ఎన్నుకొనడం జరిగినది. గౌరవాధ్యక్షులుగా శ్రీ చలమల సత్యనారాయణ ని,అధ్యక్షులుగా శ్రీ తుమ్మ జగన్నాథం,ఉపాధ్యక్షులుగా శ్రీ అప్పన కృష్ణ,ఉపాధ్యక్షురాలుశ్రీ మతి పెంటి నాగమణి, కార్యదర్శి శ్రీ కవర్తపు కృష్ణమూర్తిని, సంయుక్త కార్యదర్శిశ్రీ గంజి వెంకటేశ్వరరావు, కోశాధికారి శ్రీ బిట్ర సుబ్బారావు, కార్యవర్గ సభ్యులుగా మసనం అచ్చయ్య, చిన్న కొండలరావు, కల్వకుంట్ల భద్రం, స్వర్గం భాను ప్రసాద్, దుడక ధర్మారావు,పులిపాటి నరసింహారావు,గూట్ల వెంకటేశ్వరరావు, కల్వకుంట్ల పుల్లారావు, ఆనంద విజయబాబు, గూట్ల నాగేశ్వరావు ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఏం .వెంకటేశ్వరరావు వ్యవహరించారు. అనంతరం సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సమావేశంలో తీర్మానాలను చేశారు. చేనేత వృత్తిదారులు తయారుచేసిన వస్త్రములను ఆఫ్కో ద్వారా కొనుగోలు చేయాలని చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రంలకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని చేనేత వృత్తి దారులకు 45 సంవత్సరాలు దాటిన వారికి సామాజిక పెన్షన్లు మంజూరు చేయాలని తదితర తీర్మానాలు చేశారు.

సోషల్ జస్టిస్ ఫోరం ఎమ్మెల్సీ అభ్యర్థిగా తులసిరామ్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : సోషల్ జస్టిస్ ఫోరం తరుపున ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా యర్రాకుల తులసిరామ్ యాదవ్ బీ.సి సామాజిక ఉద్యమ నాయకులు, సోషల్ జస్టిస్ ఫోరం రాష్ట్ర చైర్మన్, హైకోర్టు అడ్వకేట్ మరియు విద్యాసంస్థల అధినేత ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కోటిపల్లి అయ్యప్ప కాపు సామాజిక ఉద్యమ నాయకులు, సోషల్ జస్టిస్ ఫోరం రాష్ట్ర వర్కింగ్ చైర్మన్, హైకోర్టు అడ్వకేట్, కోటిపల్లి కాలం ఎడిటోరియల్ కాలమిస్టులను సోషల్ జస్టిస్ ఫోరం పక్షన విజయవాడ గాంధీనగర్‌లో ఆదివారం ప్రకటించారు. రావి శ్రీనివాస్ రాష్ట్ర కన్వీనర్ సోషల్ జస్టిస్ ఫోరం పంచాది రంగారావు రాష్ట్ర కో కన్వీనర్ సోషల్ జస్టిస్ ఫోరం, పెద్దిరెడ్డి మహేష్ రాష్ట్ర కో కన్వీనర్ సోషల్ జస్టిస్ ఫోరం, నల్లజర్ల రామారావు రాష్ట్ర కో కన్వీనర్ సోషల్ జస్టిస్ ఫోరం తదితరులు పాల్గొన్నారు..

నందిగామలో అధ్వానంగా పారిశుధ్యం

విశాలాంధ్ర- నందిగామ: నందిగామ మండలం మేజర్ పంచాయతీ అయినా మాగల్లు గ్రామంలో పారిశుధ్యం పడ కేసింది. గ్రామాల్లో గత ప్రభుత్వ హయాంలో నామమాత్రపు అభివృద్ధి అభివృద్ధి పనులు చేపట్టారు.గ్రామాల్లో ప్రధాన సమస్య పక్కా డ్రైన్లు పారి శుధ్యం పనులపై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేదన్నది వాస్తవం.గ్రామ సర్పంచి వార్డు సభ్యులు పదవులకే పరిమితం తప్పితే గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కరించడంలో నీటి మీద రాతలు గా మారాయని ప్రజలు అంటు న్నారు.గ్రామంలో పలుచోట్లచెత్తాచెదారం తో దుర్గంధం వెదజల్లుతుంది. ఎక్కడ చూసినా చెత్తకుప్పల దర్శనమిస్తున్నా యి అస్తవ్యస్తంగా ఉన్న మురుగు కాలవల్లో నీరు పారరుదల్లేక దోమలకు ఆవాసాలుగా మారి అంటువ్యాధులు, జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడు తున్నారు.అంటువ్యాధులు ప్రబల కుండా గ్రామాలలో డయేరియా వ్యాధి శోక కుండా మన పిల్లల్ని మనమే కాపాడుకుందాం అని ప్రభుత్వ కార్య క్రమం ప్రచారం తప్పితే చేతల్లో కనబడ టం లేదనేది నిదర్శనం.

PASSPORT MISSING

I, **SUGGALA SAI PRAVEEN KUMAR, S/o Shri SUGGALA VENKATESWARA RAO.** residing at 7-37, SATTUPALLI ROAD, VISSANNAPETA-521215. have lost my Original **Passport No. G3234706** while traveling from Vissannapeta to Nuzvid in auto on **10.05.2024** Anybody found please inform **Cell : 9885691803.**

జగ్గయ్యపేట పురపాలక సంఘం – ఎన్టీఆర్ జిల్లా,
ఇ-ప్రొక్యూరుమెంట్ టెండర్ నోటీసు

Roc.No.763/2024/E1/BPS-LRS/General Fund, Dt:04.08.2024

జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిధిలో 19 పనులకు గాను BPS-LRS గ్రాంట్ మరియు సాధారణ నిధులతో రూ159.65.00 లక్షల తో మేజర్ మరియు మైనర్ డ్రైన్లు సిల్ట్ తీయుటకు, పైప్ లైన్ రిపేర్స్,డివైడర్స్ సప్లై, సి.సి.రోడ్లు, సి సి డ్రైన్లు ట్రాక్టర్ రిపేర్స్, స్లాబ్ బిళ్ళలు, AC సప్లై పనికి ఇ-ప్రొక్యూరుమెంట్ టెండర్లను కోరబడుచున్నవి. కావున సదరు ఇ-ప్రొక్యూరుమెంటు టెండర్లను ది.05.08.2024వ తేది నుండి https://tender.apeprocurement.gov.in/ ద్వారా దాఖలు చేసుకోనవలసినదిగా తెలియజేయడమైనది.

-/Sd
Commissioner,
Jaggayyapet Municipality.